కాంగ్రెస్ పని అయిపోయినట్లే : ఈటల


ఈటలను కలిసిన శంకర్‌రెడ్డి తదితరులు

సరూర్‌నగర్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): మల్కాజిగిరి ఎంపీ, మాజీమంత్రి ఈటల రాజేందర్‌ను మీర్‌పేట్‌కు చెందిన బీజేపీ నేతలు, కార్పొరేటర్లతో కలిసి ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొలన్ శంకర్‌రెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపేందుకుగాను మహేశ్వరం నియోజకవర్గంలో పర్యటించాల్సిందిగా కోరారు. అనంతరం ఈటల మాట్లాడుతూ తెలంగాణలో రానున్నది బీజేపీ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ పని అయిపోయినట్టేనని అన్నారు. పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేసి బీజేపీ జెండా ఎగురవేయడానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కొంద్రు గౌరీశంకర్, ఇంద్రావత్ రవినాయక్, పార్టీ నాయకులు రాజేశ్‌రెడ్డి, ఇంద్రాజీ, శేఖర్‌రెడ్డి, బాలకృష్ణ, కె.వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.


వీల్‌చైర్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ జంగం శ్వేతారెడ్డి

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

సైదాబాద్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): దివ్యాంగులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఐఎస్‌సదన్ కార్పొరేటర్ జంగం శ్వేతామధుకర్‌రెడ్డి తెలిపారు. సోమవారం సుబ్రహ్మణ్యంనగర్‌లోని డివిజన్ వార్డు కార్యాలయంలో జీహెచ్‌ఎంసీ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ట్రైసైకిళ్లు, వీల్‌చైర్లు, వినికిడి యంత్రాలు, సీనియర్ సిటిజన్లకు చేతి కర్రలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ సర్కిల్-7 డిప్యూటీ కమిషనర్ శైలజ, డీపీఓ రత్నమాల, ఏఎంసీ వాసిద్దీన్, యూసీడీ యాదయ్య, కాలనీ ప్రతినిధులు ప్రసాద్‌రావు పాల్గొన్నారు.


బధిర విద్యార్థులకు టీవీ ఇతర పరికరాలను అందజేస్తున్న సగౌరచారిటబుల్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ సత్యనారాయణ

బధిరుల ఆశ్రమ పాఠశాలకు టీవీ, స్పోర్ట్స్‌డ్రెస్ అందజేత

చాదర్‌ఘాట్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): మలక్‌పేటలోని ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు సగౌర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్మార్ట్ టీవీ, స్పోర్ట్స్ డ్రెస్, బ్యాగ్‌లు, హెల్త్‌కిట్‌లను ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ సత్యనారాయణ తెలిపారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి పథంలో పయనించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ సూర్యప్రకాష్, రావి పాపన్న, అనురాధరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి, ఉపాధ్యాయులు పరిమళారెడ్డి, సంగీత, పరిమళదేవి, పీఆర్టీయూ టీఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, సాంబశివరావు పాల్గొన్నారు.


ప్రధానోపాధ్యాయురాలు కవితారెడ్డితో కలిసి విద్యార్థులకు వాటర్ ట్యాంక్, క్రీడా సామగ్రిని అందజేస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి

ఉదయ్‌కిరణ్ వెన్నెల ఫౌండేషన్ సేవలు అభినందనీయం

మన్సూరాబాద్, జనవరి 20 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తమ వంతుగా సహకారం అందిస్తోన్న ఉదయ్‌కిరణ్ వెన్నెల ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మన్సూరాబాద్ కార్పొరేటర్, జీహెచ్‌ఎంసీ బీజేపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహారెడ్డి పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని మండల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500 లీటర్ల సింటెక్స్ వాటర్ ట్యాంక్, క్యారంబోర్డు, క్రికెట్ కిట్లు, ఇతర క్రీడా సామగ్రి పంపిణీ కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవితారెడ్డితో కలిసి విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మన్సూరాబాద్ అధ్యక్షుడు మునగాల హరీష్‌రెడ్డి, ఫౌండేషన్ నిర్వాహకులు ఉదయ్‌కిరణ్, శ్రీకాంత్, నరేందర్, నాయకులు శంకరయ్య, నాంపల్లి రామేశ్వర్, యంజాల్ జగన్ పాల్గొన్నారు.


పేరుకుపోయిన చెత్తను తొలగించాలని సూచిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

చెత్త రహిత డివిజన్‌గా తీర్చిదిద్దాలి : లచ్చిరెడ్డి

వనస్థలిపురం, జనవరి 20(ఆంధ్రజ్యోతి): కాలనీల్లో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి చెత్త రహిత డివిజన్‌గా తీర్చిదిద్దాలని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లోని పలు కాలనీల్లో చెత్త పేరుకపోయిందని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ మేరకు కాలనీల్లో పేరుకపోయిన చెత్తను సోమవారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీల్లో పేరుకపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి, చెత్త రహిత డివిజన్‌గా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

వ్యాస రచన పోటీలు


పరీక్ష ప్యాడ్‌లను అందజేస్తున్న సత్యనారాయణగౌడ్

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 20(ఆంధ్రజ్యోతి) : చంద్రయూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పసుమాముల జడ్పీహెచ్‌ఎస్‌లో స్వామి వివేకానంద చరిత్రపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలను సోమవారం నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆర్గనైజేషన్ అధ్యక్షుడు మోడెపు సత్యనారాయణగౌడ్ పరీక్ష ప్యాడ్‌లను అందించారు. ఉపాధ్యాయులు శ్రీలత, పాండు, బాలమణి, ప్రతాప్‌రెడ్డి, ధనుంజయ, పద్మ పాల్గొన్నారు.

మీర్‌పేట్‌లో ఎంపీ, ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

- రూ.4.30కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రూ.1.11కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం

సరూర్‌నగర్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్ కార్పొరేషన్‌లో సోమవారం చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి సుడిగాలి పర్యటన జరిపారు. ఇక్కడి తొమ్మిది డివిజన్ల పరిధిలో రూ.5.41కోట్లతో చేపట్టిన/చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు/ప్రారంభోత్సవాలు చేశారు. పలు డివిజన్లలో దాదాపు రూ.1.11కోట్ల వ్యయంతో పూర్తి చేసిన అభివృద్ధి పనులను ప్రారంభించి ప్రజలకు అంకితం చేసిన ఎంపీ, ఎమ్మెల్యే. మరో రూ.4.30కోట్ల అంచనాతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా మాట్లాడుతూ గ్రామాలు, మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల అభివృద్ధికి మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నదని అన్నారు. పలు సంక్షేమ పథకాల్లో కేంద్రం వాటా సైతం ఉన్నదని ఆయన పేర్కొన్నారు.

ఎమ్మెల్యే సబితారెడ్డి మాట్లాడుతూ మీర్‌పేట్ కార్పొరేషన్ అభివృద్ధికి తాను హెచ్‌ఎండీయే నిధులతో పాటు ఇతర నిధులు సైతం మంజూరు చేయించానని చెప్పారు. చెరువుల సుందరీకరణ, ప్రధాన రహదారుల విస్తరణ, సెంట్రల్ లైటింగ్ వంటి అనేక పనులను చేపట్టి పూర్తి చేసినట్టు ఆమె పేర్కొన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి తాను నిరంతరం పాటు పడతానని ఆమె అన్నారు. కార్యక్రమంలో మేయర్ ఎం.దుర్గాదీప్‌లాల్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్‌రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, మునిసిపల్ అధికారులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎంపీ కొండా, ఎమ్మెల్యే సబిత

తుర్కయంజాల్ మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తున్నాం

- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

హయత్‌నగర్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): అభివృద్ధిలో హైదరాబాద్ నగరంతో పోటీపడేలా తుర్కయంజాల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో పరుగులు పెట్టిస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మునగనూరు, తొర్రూర్, బ్రాహ్మణపల్లి, రంగనాయకుల ఆలయం, ఇంజాపూర్, రాగన్నగూడ, తుర్కయంజాల్, కమ్మగూడలలోని వివిధ వార్డుల్లో హెచ్‌ఎండీఏ, మున్సిపాలిటీ జనరల్ ఫండ్ రూ. 81కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, పబ్లిక్ పార్కులు, కమ్యూనిటీ హాల్‌లు, శ్మశానవాటిక అభివృద్ధి, మున్సిపల్ కార్యాలయం భవనం, హెచ్‌ఎండబ్ల్యూఎస్‌కు చెందిన నీటి ట్యాంకుల నిర్మాణాలకు రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, తుర్కయంజాల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధతో కలిసి ఆయన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలను చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో రాజీపడకుండా రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. రూ. 81 కోట్లతో అనేక అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. మంగళవారం నుంచి ప్రభుత్వం చేపట్టే గ్రామ సభల ద్వారా మరిన్ని పథకాలను ప్రజలకు అందిస్తామని అన్నారు. ప్రతి పక్ష పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని నమ్మవద్దని ప్రజలను కోరారు. అభివృద్ధి విషయంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ హైదరాబాద్ నగరంతో పోటీపడుతుందని పేర్కొన్నారు. హయత్‌నగర్ సాయిబాబా ఆలయం నుంచి కొహెడా ఔటర్ రింగు రోడ్డు వరకు రోడ్డును రూ. 72కోట్లతో మరింత విస్తరించి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ హరిత ధన్‌రాజ్‌గౌడ్, కౌన్సిలర్లు వేముల స్వాతిఅమరేందర్‌రెడ్డి, శివలింగంగౌడ్, కోషిక ఐలయ్య, కొత్తకుర్మ మంగమ్మ, కవిత, మర్రి మాధవి, కుంట ఉదయశ్రీ, హరిత, అనిత, సునీల్, నాయకులు మల్‌రెడ్డి యాదిరెడ్డి, ఇషాకర్, గుత్త వెంకటరెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ రాంరెడ్డి, చైర్‌పర్సన్ అనురాధారాంరెడ్డి

క్రీడలతో సమష్టితత్వం, పోరాట స్ఫూర్తి అలవడుతాయి

- రాచకొండ సీపీ సుధీర్‌బాబు

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): క్రీడలతో సమష్టితత్వం, పోరాట స్ఫూర్తి అలవడుతాయని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు అన్నారు. సోమవారం సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో రాచకొండ పోలీస్ కమిషనరేట్ 6వ వార్షిక స్పోర్ట్స్ మీట్-2025కు సీపీ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడా జెండాలను సీపీ ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మానవ జీవితంలో క్రీడలు ముఖ్య భాగమని.. మానసిక, శారీరక ఒత్తిడిలను అధిగమించడానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. రాచకొండ పోలీసులు శాంతిభద్రతల పరిరక్షణ కోసం అహర్నిషలు కృషి చేస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడితో పాటు వివిధ రకాల సవాళ్ల నుంచి ఉపశమనం పొంది, నూతన ఉత్తేజంతో తిరిగి విధి నిర్వహణలో పాల్గొనేలా చేయడానికి స్పోర్ట్స్‌మీట్‌ను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ క్రీడా పోటీలతో వివిధ పోలీస్ విభాగాల మధ్య సమష్టితత్వం ఏర్పడుతుందన్నారు. మూడు రోజుల పాటు అన్ని రకాల క్రీడాపోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. గెలుపు, ఓటముల కంటే పోరాటమే ధ్యేయంగా క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. ఈ పోటీల్లో పోలీస్ సిబ్బంది జట్లతో పాటు మినిస్టీరియల్ జట్టు కూడా ఉందన్నారు. అన్ని జట్లు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని ఎలాంటి అవకతవకలకు పాల్పడవద్దని సూచించారు. ప్రతి ఏటా ఈ పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనాలని చెప్పారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించిన అనంతరం కుంట్లూర్‌లోని సీపీఆర్ క్రికెట్ గ్రౌండ్‌లో టాస్ వేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో యాదాద్రి డీసీపీ రాజేష్‌చంద్ర, ఎల్బీనగర్ డీసీపీ ప్రవీణ్‌కుమార్, మాల్కాజిగిరి డీసీపీ పద్మజ, క్రైమ్ డీసీపీ అరవింద్‌బాబు, మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి, ఎస్‌ఓటీ డీసీపీలు రమణారెడ్డి, మురళీధర్, ట్రాఫిక్ డీసీపీ శ్రీనివాస్, డీసీపీ అడ్మిన్ ఇందిరా, సైబర్ క్రైమ్ డీసీపీ నాగలక్ష్మి, ఉమెన్‌సేఫ్టీ డీసీపీ ఉషా విశ్వనాథ్, ఐటీ సెల్ ఏసీపీ నరేందర్‌గౌడ్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.



స్పోర్ట్స్‌మీట్ ప్రారంభోత్సవంలో గౌరవ వందనం చేస్తున్న సీపీ సుధీర్‌బాబు, పాల్గొన్న సిబ్బంది

ఎంఎస్‌ఎంఈతో ఉత్పత్తి నాణ్యతను పెంచుకోవచ్చు

మన్సూరాబాద్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): ఎంఎస్‌ఎంఈ జెడ్‌ఈడీ సస్టైనబుల్ సర్టిఫికేషన్ పథకంతో మైక్రో, చిన్న, పెద్ద ఎంటర్‌ప్రైజెస్ ఉత్పత్తిని పెంచుకోవచ్చని, దీంతో వాటి పోటీతత్వం పెరుగుతోందని పథకం ఇన్‌చార్జి హరీష్‌రాజు పేర్కొన్నారు. ఆటోనగర్ ఎస్టేట్, పరిశ్రమల కమిషనర్, ఏజెడ్‌క్యూడీసీ, నెక్ట్‌జెన్ గ్లోబల్ సర్వీసెస్, హైదరాబాద్ ఆటోనగర్ మెకానికల్ అండ్ టెక్నీషియన్స్ ఆధ్వర్యంలో ఎంఎస్‌ఎంఈ జెడ్‌ఈడీ పథకం సుస్థిర అభివృద్ధి కార్యక్రమాన్ని సోమవారం మన్సూరాబాద్ డివిజన్ ఆటోనగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్‌రాజు మాట్లాడుతూ ఈ పథకంతో జీరో డిఫెక్ట్, జీరో ఎఫెక్ట్ జెడ్‌ఈడీ తయారీని ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఇందులో వెల్డింగ్, వడ్రంగి, బేకరీ, చేనేత, పేపర్ ప్లేట్లు తయారు చేసే వారు సూక్ష్మ పరిశ్రమల పరిగణలోకి వస్తారన్నారు. తయారీ కార్యకలాపాలు చేసే సూక్ష్మ, చిన్న పరిశ్రమల వారు ఈ పథకానికి అర్హులని, మెషనరీ ఖరీదుపై రూ.5లక్షల సబ్సిడీ వస్తుందన్నారు. లబ్ధిదారులు ఉద్యమం రిజిస్ట్రేషన్ చేయించుకుని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పలువురు పరిశ్రమల వారికి ఉద్యమం రిజిస్ట్రేషన్‌ను చేయించారు. హైదరాబాద్ ఆటోనగర్ మెకానికల్ అండ్ టెక్నీషియన్స్ అధ్యక్షుడు కె.కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జగదీష్, రవి, ఉద్యమం రిజిస్ట్రేషన్ ప్రక్రియ తయారీ సిబ్బంది శ్రీనివాసరావు, ఫర్హాన్, దీక్షిత్, ప్రణీత్, సత్యనారాయణ రాజు పాల్గొన్నారు.


ఉద్యమం రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను అందజేస్తున్న హరీష్‌రాజు, కె.కృష్ణ

కురుమ సంఘం బాలాపూర్ మండల కమిటీ ఎన్నిక

సరూర్‌నగర్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): కురుమ సంఘం బాలాపూర్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం బాలాపూర్‌లోని కురుమ సంఘం భవనంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో సంఘం రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడు కె.సదానందం, రంగారెడ్డి జిల్లా కమిటీ అధ్యక్షుడు సిద్దాల దశరథ పాల్గొని మండల కమిటీకి నూతన కమిటీ నియామకంపై చర్చించారు. ఈ సందర్భంగా అందరి ఆమోదంతో బాలాపూర్‌కు చెందిన ఇక్కె సత్యనారాయణకురుమను అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్టు ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా ఆర్ల శంకర్‌కురుమ, రావుల మల్లేశ్‌కురుమ, నారి సత్యనారాయణకురుమ, గుండ్ల శ్రీశైలంకురుమ, ప్రధాన కార్యదర్శిగా దొడ్డి మల్లికార్జున్‌కురుమ, కార్యదర్శులుగా చిన్నింగి రమేశ్‌కురుమ, ఇమ్మిడి బాబుకురుమ, ఇక్కె శ్రీనివాస్‌కురుమ, దండు యాదగిరికురుమ, జోర ప్రభాకర్‌కురుమ, జేవునూరి పూర్ణచందర్‌కురుమ, కోశాధికారిగా సిద్దాల జగదీశ్‌కురుమ, సలహాదారులుగా దడిగ ఐలయ్య, కడారి పెద్దయ్య, చిత్తాపురం సత్తయ్య, మేకల బాబు, గుండ్ల బీరప్ప, గుండ్ల శ్రీనివాస్, బండారి కొమురేశ్, సభ్యులుగా గొరిగె శ్రీశైలం, చిత్తాపురం బాబు, ఆర్ల లక్ష్మయ్య, దండ్ల మహేందర్, కడారి భిక్షపతి, దడిగ మహేందర్, జెట్టిల జయపాల్, గౌర మురళి తదితరులను ఎన్నుకున్నట్టు సదానందం, దశరథ తెలిపారు.

డ్రగ్స్‌తో యువత జీవితాలు బుగ్గిపాలు

- డ్రగ్స్ నివారణకు సహకరించండి
- విద్యార్థుల అవగాహన కార్యక్రమంలో తెలంగాణ నార్కోటిక్స్ విభాగం ఏసీపీ రమేష్

చాదర్‌ఘాట్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): డ్రగ్స్ అలవాటుతో బంగారు భవితవ్యం కలిగిన యువత జీవితాలు బుగ్గిపాలు అయ్యే ప్రమాదముందని తెలంగాణ నార్కోటిక్స్ విభాగం ఏసీపీ రమేష్ అన్నారు. సోమవారం మలక్‌పేటలోని ప్రభుత్వ నెహ్రూ మెమోరియల్ హైస్కూల్‌లో తెలంగాణ నార్కోటిక్స్ విభాగం, మలక్‌పేట పోలీస్‌స్టేషన్ సంయుక్తాధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదట్లో సిగరేటు తాగడం, మద్యం సేవించడం ఎంత సులువుగా అలవాటు అవుతుందో అదే తరహాలో గుర్తు తెలియని వ్యక్తుల ద్వారా ఒక్కోసారి తెలిసిన వ్యక్తుల ద్వారానే డ్రగ్స్ వాడకం అలవాటు అవుతుందని, దీనిపై విద్యార్థులు, యువత ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఏదైన తినే వస్తువులను ఉచితంగా అందజేస్తున్నారంటే వాటిని క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. వీలైతే వాటిని ప్రాథమికంగానే నిరాకరించడం మరీ మంచిదని ఏసీపీ సూచించారు. డ్రగ్స్ వాడకం ద్వారా అనారోగ్య సమస్యలు తలెత్తడంతోపాటు కుటుంబానికి, స్నేహితులకు, బంధువులకు, సమాజానికే దూరమై ఒంటరిగా జీవితానికి అలవాటు పడతారన్నారు. డ్రగ్స్‌ను ఎవరైనా వాడుతున్నట్లుగాని, డ్రగ్స్‌ను ఎవరైనా వ్యక్తులు విక్రయిస్తున్నట్లుగా గుర్తించిన వెంటనే స్థానికంగా ఉన్న పోలీస్‌స్టేషన్‌లో నేరుగా వచ్చి సమాచారం ఇవ్వాలని మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ నరేష్ విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. డ్రగ్స్‌ను అరికట్టే బాధ్యత విద్యార్థులదేనని, వారి ద్వారానే సాధ్యమవుతుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో డ్రగ్స్ మహమ్మారిని పారద్రోలుదామంటూ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో నార్కోటిక్స్ విభాగం ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్, మలక్‌పేట ఎస్‌ఐ సంజీవరెడ్డితోపాటు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థులతో సే నో టు డ్రగ్స్ అంటూ ప్రతిజ్ఞ చేయిస్తున్న ఏసీపీ రమేష్, ఇన్‌స్పెక్టర్ నరేష్ తదితరులు


మాజీ ఎంపీ డాక్టర్ మంద జగన్నాథంకు నివాళులు అర్పిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య తదితరులు

మాజీ ఎంపీ మంద జగన్నాథంకు ఘన నివాళి

చంపాపేట, జనవరి 20(ఆంధ్రజ్యోతి): హస్తినాపురం డివిజన్ సాగర్ రింగ్‌రోడ్‌లోని కేకే గార్డెన్‌లో సోమవారం నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ డాక్టర్ మంద జగన్నాథం దశదిన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కల్వకుర్తి, ఆలంపూర్ ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, విజయుడు, రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ లక్ష్మారెడ్డి, రాములు, డొక్కా మాణిక్య వరప్రసాద్, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, గువ్వల బాల్‌రాజ్‌తో పాటు ఆయా పార్టీల నాయకులు హాజరై మంద జగన్నాథం చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు.


ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలతో అధికారులు

పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

సంతోష్‌నగర్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): శాంతిభద్రతల పరిరక్షణ నేపథ్యంలో ఐఎస్‌సదన్, సంతోష్‌నగర్ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ పోలీసులతో ఫ్లాగ్‌మార్చ్(కవాతు) నిర్వహించామని సంతోష్‌నగర్ ఇన్‌చార్జి ఏసీపీ మనోజ్‌కుమార్ తెలిపారు. ప్రజలకు మేము ఉన్నామని భరోసా కల్పించేందుకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించామన్నారు. సోమవారం ఐఎస్ స్టేషన్ పరిధిలోని లక్కీస్పాట్, బాన్సాక, ఈదీబజార్, మోలానా ఆజాద్‌నగర్, ఆర్‌సీనగర్, వికాస్‌నగర్, సంతోష్‌నగర్ స్టేషన్ పరిధిలోని రక్షాపురం, జమాల్‌కాలనీ, మోయిన్‌బాగ్, ఈదీబజార్, కుమ్మరివాడి తదితర ప్రాంతాల్లో పోలీసులు దారి పొడవునా ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్‌మార్చ్‌లో ఇన్‌స్పెక్టర్లు సత్యనారాయణ, నాగరాజు ఎస్‌ఐలు పాల్గొన్నారు.

పెద్దఅంబర్‌పేట్‌లో నేటి నుంచి వార్డు సభలు

అబ్దుల్లాపూర్‌మెట్ : రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల, రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపికలో భాగంగా ఈనెల 21 నుంచి 23వ తేదీ వరకు పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాల్లో వార్డు సభలను నిర్వహించనున్నట్లు కమిషనర్ రవీందర్‌రెడ్డి తెలిపారు. వార్డుల వారీగా లబ్ధిదారుల ఎంపికతో పాటు కొత్తగా అవసరమైన వారు పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. అందు కోసం వార్డుల వారీగా క్లస్టర్ అధికారులను నియమించినట్లు తెలిపారు. ఉదయం 10గంటలకు, మధ్యాహ్నం 2గంటలకు ఆయా వార్డుల్లో సభలు ఉంటాయని తెలిపారు. లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు సభల్లో పాల్గొనాలని కోరారు.

బీజేపీ అక్బర్‌బాగ్ అధ్యక్షుడిగా కిరణ్‌యాదవ్



సైదాబాద్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): మలక్‌పేట నియోజకవర్గం బీజేపీ అక్బర్‌బాగ్ డివిజన్ అధ్యక్షుడిగా బి.కిరణ్‌యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు భాగ్యనగర్ జిల్లా బీజేపీ ఎన్నికల అధికారి బంగారు శృతి నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్‌యాదవ్ మాట్లాడుతూ డివిజన్‌లో పార్టీ పటిష్ఠతకు పాటుపడుతానని అన్నారు. రాబోయే గ్రేటర్ ఎన్నికల్లో అక్బర్‌బాగ్ డివిజన్‌ను బీజేపీ కైవసం చేసుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు.

జిల్లా మహాసభలకు తరలిరండి : శ్రీకాంత్‌రెడ్డి

ఎల్‌బీనగర్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): టీయూడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా మహాసభను విజయవంతం చేసేందుకు పాత్రికేయులు పెద్ద ఎత్తున తరలిరావాలని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి శ్రీకాంత్‌రెడ్డి కోరారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ ఆదేశానుసారం జిల్లా మహాసభ నిర్వహణ, ఇతర అంశాలపై చర్చించడానికి జిల్లా కమిటీ ఎల్బీనగర్ చిత్రా లేఅవుట్‌లోని మహాత్మాగాంధీ న్యాయ కళాశాలలో జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో మన యూనియన్ పటిష్టంగా ఉందన్నారు. పాత్రికేయుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సమస్యలను పరిష్కరించుకోవడంలో భాగంగా నిర్వహిస్తున్న జిల్లా మహాసభను విజయవంతం చేయడానికి పాత్రికేయ మిత్రులు పెద్దఎత్తున తరలిరావాలని కోరారు. ఇటీవల జరిగిన రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైన కొంపెల్లి శ్రీకాంత్‌రెడ్డి, మఫిసిల్ జర్నలిస్టుల రాష్ట్ర కమిటీ కన్వీనర్‌గా నియమితులైన శ్రీనివాస్‌లను ఘనంగా సన్మానించి అభినందిచారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సలీంపాష, యూనియన్ జిల్లా కార్యదర్శి తాటిపర్తి ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కటకం సుభాష్, కోశాధికారి సంరెడ్డి, సభ్యులు శ్యాంప్రసాద్, సురేందర్, జంగయ్య, శేఖర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): టీఎస్ఎస్‌పీడీసీఎల్ ఆస్మాన్‌ఘడ్ డివిజన్ పరిధిలోని మరమ్మతు పనుల కారణంగా మంగళవారం 11కేవీ రాజనర్సింహనగర్ ఫీడర్ పరిధిలోని పరిసర ప్రాంతాల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, దిల్‌సుఖ్‌నగర్ ఫీడర్ పరిధిలోని ఎస్‌బీహెచ్ ఆఫీసర్స్‌కాలనీ, ఇందిరానగర్, డీబీఆర్ డయాగ్నస్టిక్ సెంటర్, ఎస్‌ఆర్‌ఎం కాలేజ్ ఏరియా, దిల్‌సుఖ్‌నగర్ డిపో, లక్ష్మీ మోటర్స్, రేమాండ్స్ షోరూం, విజయ డయాగ్నస్టిక్ సెంటర్, ఎంఆర్‌ఆర్ బార్, మారుతీమందిర్, దిల్‌సుఖ్‌నగర్ మెయిన్ రోడ్డు పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 12.30 నుంచి 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈ విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు.

రైతు కుటుంబానికి ఆర్థిక సాయం

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 20(ఆంధ్రజ్యోతి): బాటసింగారం రైతుసేవా సహకార సంఘంలో సభ్యుడైన తారామతిపేట గ్రామానికి చెందిన రైతు మూల శ్రీరాములు మృతిచెందడంతో ఆయన కుటుంబ సభ్యులకు సంఘం ఆధ్వర్యంలో రూ. 25వేలను సంఘం చైర్మన్ భరత్‌కుమార్ సోమవారం అందజేశారు. కార్యక్రమంలో మేనేజర్ ఐలేష్‌యాదవ్, సతీష్‌గౌడ్, అంజయ్యగౌడ్ పాల్గొన్నారు.